# యేసును కించపరుచుటకు చేస్తున్న యుద్ధము - కార్యక్రమము 2.

నేడు ద జాన్ ఆంకర్ బర్గ్ షో లో, ఒక భయానకమైన యేసు సామాన్య మానవుడనే కథ ఇంటర్నెట్, సినిమాలు, టెలివిజనులు, ప్రసిద్ధ నవలలు మరియు పాఠ్య పుస్తకాల ద్వారా ప్రభలమౌతూ యేసు కేవలము మానవుడే కానీ తానెప్పుడూ దేవుని కుమారుడనని చెప్పుకోలేదని తెలియజేస్తున్నాయి. యేసు మరణం తర్వాత, అపోస్తలులు పూర్తిగా నూతనమైన బోధలను యేసును గురించి మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలలో వ్రాసారు ఎందుకంటె ప్రారంభ క్రైస్తవులకు నూతన నిబంధన లేదు మరియు క్రైస్తవ విశ్వాసమంటే ఏమిటో తెలియదు. దాని ఫలితంగా యేసును గురించి అనేక సిద్ధాంతాలు వచ్చాయా? క్రైస్తవ విశ్వాసులు దీనికెలా సమాధాన మిస్తారు? ఈ రోజు మా జాన్ ఆంకర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో దానిని తెలుసుకుంటారు.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. మీరెప్పుడైనా రిచర్డ్ డోకిన్స్ యొక్క ద గాడ్ డెల్యూజన్ చదివారా? అతనొక నాస్తికుడు, అతనంటాడు, "యేసు తాను దేవుడనని చెప్పుకున్న సాక్ష్యాలు చాలా తక్కువ". ఇది నిజమా? మంచిది, నేడు దానిని కనుగొన నున్నాము. జీసస్ సెమినరీకి చెందిన మార్కస్ బోర్గ్ అంటాడు, "సువార్త రచయితలైన మత్తయి, మార్కు, లూకా మరియు యోహానులు కొంత కాలము క్రితము అస్సలు నివసించని వ్యక్తిని గురించి  మరియు కొంత కాలము క్రితము అస్సలు జరుగనటువంటి విషయాలను వ్రాసారు". దానికి మీ సమాధానమేమిటి? లేక మార్కస్ చెప్పిన మరొక విషయమేమంటే, "బైబిలులో నున్న యేసు కేవలము కల్పిత వ్యక్తి మాత్రమే".

ఆ ప్రశ్నలకు జవాబిచ్చుటకు మనయొద్ద ప్రపంచ ప్రఖ్యాత పండితులు ఇద్దరు అతిధులుగా ఉన్నారు. ఒకరు డారెల్ బాక్ మీరతని ABC మరియు NBC, మరియు CNN, FOX లో చూసుంటారు. మరియు వారు ఎప్పుడు ప్రత్యేక చారిత్రక కార్యక్రమాన్ని చేసినా వారిలో తప్పకుండా ఉండేవారు డారెల్. ఆయనిక్కడ ఉండటం ఎంతో సంతోషము. ఆయన "యేసును కించపర్చుట" అనే పుస్తకం వ్రాసారు. ఆయనతో సహా రచయిత అయిన డా. డానియెల్ బి వాల్లస్ ఉన్నారు, ఈయన ప్రపంచ ప్రఖ్యాత లేఖన విమర్శకుడు. మరియు మనకు అందించ బడిన నూతన నిబంధన ప్రతులను మరియు లేఖనములను బాగా చదివిన మరియు వాటిని సంగ్రహించిన వారిలో ప్రముఖుడు. మరియు డల్లాస్ థియోలాజికలు సెమినార్ ప్రొఫెసరుగా పనిచేస్తున్నాడు. మీరిద్దరూ ఇక్కడున్నందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.

గత వారము చూడనటువంటి వారి కొరకు కొంత వెనక్కి వెల్దాము, అదేమిటంటే, చరిత్రలో ఏమి జరిగిందనే సంసిప్త మరియు మనము నిజముగా యేసు అనే వ్యక్తి క్రీ. శ. 5 నుండి క్రీ. శ 30, కొందరు క్రీ. శ. 33 అంటారు కానీ మనము 30 వరకు జీవించాడంటున్నాము. వారియు మనమిది క్రైస్తపేత్తర లోకైక వాదుల మరియు క్రైస్తపేత్తర మతముల

ఆధారాలనుండి యేసుకు వెంబడించు వారుండుట మాత్రమే కాదు ఆయన వారిలో నుండి 12 గురిని, 12 అపోస్తలులను ఎంచుకున్నాడని తెలుసుకున్నాము. మనకు వారి పేరులు కూడా గ్నోస్టిక్ బైబిల్లో ఇలా అనేక, గ్నోస్టిక్ సువార్తలలోనూ వారి పేరులుండుటను కనుగుంటాము.

కనుక సత్యమేమంటే, మనకు తెలిసిన 12 మంది పేర్లేమిటి వారెవరనే విషయంలో అంగీకారం కుదిరింది. మరియు వారు యేసుతో మూడున్నర సంవత్సరాలు జీవించారు, ఆయనచేసిన వాటిని, అద్భుతములను, ఆశ్చర్యక్రియలను మృతులను లేపుటను చూసారు. కొందరు పండితులైనవారు దానిని గురించి మాట్లాడారు కాని ఏదో జరిగినదని మాత్రం చెబుతారు, ఎందుకంటే యేసు సమాధిలో ఉంచబడిన 50 రోజుల తర్వాత, మూడున్నర సంవత్సరాలుగా ఆయనతో నున్న 12 అపోస్తలులు యెరూషలేములో నిలువబడి యేసును చూచినా ఇతరులతో మాట్లాడుతున్నారు. మరియు వారు బోధించగా 3000 మంది యూదులు మారుమనస్సు పొంది క్రీస్తును అంగీకరించారు. అలా మారుమనస్సు పొందిన 300 మంది రోమా సామ్రాజ్యమంతటికినీ వెళ్లారు. వారు విన్న బోధ ఆధారముగా వారు రోమునుండి ఐగుప్తుకు టర్కీవరకు సంఘములను స్థాపించిరి. అయితే వారు విన్న అసలైన బోధ ఆధారంగానే సంఘములన్ని స్థాపించబడ్డాయి.

ఇప్పుడు, మనకున్న సమయము దగ్గరకు వస్తున్నాము.... మీరు నాకు కథ చెప్పండి. సంఘములన్ని స్థాపించ బడిన తర్వాత ఎదురయ్యే ప్రశ్నేమిటంటే, వారు నూతన నిబంధనను సంఘమును తీసుకు వెళ్ళలేదు కనుక క్రైస్తవులైన వారేమి చేశారు, ఏది సనాతన క్రైస్తవ విశ్వాసమో ఏది కాదో వారికెలా తెలిసింది. అదింకా వ్రాయబడలేదు. సరే, కనుక వారికి సత్యమేమిటో ఎలా తెలిసింది?

**డా. డారెల్ బోక్:** మంచిది, వారు కలిగున్నదేమంటే సిద్ధాంత ప్రమాణాలు ఉంచుకున్నారు, వాటిలో మిగిలినవి మన ప్రారంభ మొదటి శతాంబ్దపు క్రైస్తవ ప్రతులలో కనబడుతుంటాయి. వారు ప్రతి వారము పాడుతున్న కీర్తనలు ఉన్నాయి, అవి యేసు క్రీస్తును ఘనపర్చేవి మరియు తండ్రితో అతని సంబంధమును తెలియజేసేవి. వారు సంస్కారమును పాటించారు, మీరు గమనిస్తే అవి నూతన జన్మ, పాప క్షమాపణ, పాపమునకు మరణించుటనే విశ్వాసపు నియమాలను చూపించేవి. కనుక, వీటన్నిటినీ కలిపితే మనమిప్పుడు సనాతన విశ్వాసమని పిలిచే వేదంతము వస్తుంది మరియు అది ఆచారాలు మరియు ప్రమాణాల ద్వారా పాటించబడుతూ యేసు చెప్పిన మరియు అపోస్తలులు బోధించిన సంగతులను పునరుద్ఘాటించు చున్నవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, సంఘములో విభేదాలున్నాయని మరియు అందుకే క్రైస్తవ విశ్వాసముకు చెందిన భిన్న అభిప్రాయములు ఉన్నట్లుగా నూతన నిబంధనలో వ్రాయబడినాయని కొందరంటారు. దానికి మీరేమంటారు?

**డా. డారెల్ బోక్:** మంచిది, కొంత బేధమున్నట్టుగా రుజువును నూతన నిబంధనలో చూస్తాము. ప్రత్యేక జీవన విధానము కలిగిన యూదుల సమూహమును మరియు వారికి భిన్న జీవన విధానము గల అన్యుల సమూహమును ఒక్క చోట ఉంచినప్పుడు భేదములు రావడము సహజము. ఇక్కడది చూస్తాము. కాని ఎక్కువగా వాదించుకున్న

విషయములేవంటే దేనిని సనాతనామానాలని, సనాతన విధానాలనేలా పాటించాలి మరియు సనాతనమనే వాటిని గురించే. ఇప్పుడు, యేసుతో కలిసి జీవించిన వారున్నారు, "యోదా మతము మార్పుచెందదు. నీవు చేయవలసిందేమంటే దానికి పైన యేసును జోడించాలి. అలాకాకుంటే అప్పుడు నీవు జీవిస్తునట్లుగానే జీవించాలి" అన్నారు. అయితే కొంత వాదోపవాదముల తర్వాత అది సమస్య కాదని నిర్ణయించింది. పేతురు మరియు పౌలు మధ్య కూడా గలతీ పత్రికలో ఇదే బాధమున్నట్లుగా చూస్తాము. (గలతీ 2:11). కాని అదే సమయములో, అనేక ప్రముఖుల మధ్య సరైన సహవాసము కొనసాగినది ఎందుకనగా వారి వేదాంతము ఒకేరీతిగా ఉన్నది. (గలతీ 2:9). దీనినెలా పాటించాలని వాళ్ళు పెనుగులాడుతున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** డానియెల్, యూదా సువార్తను అధ్యాయనం చేయడానికి నేషనల్ జియోగ్రఫీ వారు ఎంచుకున్న డ్రీం టీం సభ్యుడు మన స్నేహితులలో ఒకరు. ఆయన పేరు క్రైగ్ ఇవాన్స్. ఆయన ఫేబ్రికేటింగ్ జీసస్, అనే పుస్తకాన్ని వ్రాసాడు, అనేక సనాతన విశ్వాసాలున్నాయనే ఆలోచన, ఆయన్నాడు, ప్రాథమిక అంశాలు, అవునా, యేసు ఇశ్రాయేలీయుల మెస్సయ్య అని నమ్ముకుంటే; యేసు క్రీస్తు నిజముగా సిలువలో మరణించి మన పాప క్రయధనము చెల్లించినాడని నమ్ముకుంటే, దేవుని కుమారుడనని చెప్పినాడని; మృతిని గెలిచి లేచినాడని నమ్ముకుంటే నీవు క్రైస్తవుడవు కాదు. మీరెందుకు అంగీకరిస్తారా?

**డా. దానియేలు బి వల్లాస్:** నేను దానికి కచ్చితంగా ఆమెన్ అంటాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సంగతేమంటే, ఇప్పుడు యేసు చనిపోయాడు, క్రీ. శ 30 అనుకుందాము. మరియు అదేసమయములో సనాతన విశ్వాసాలను సరిచేయగల అపోస్తలులు మనమధ్య జీవించే యున్నారు. వారు సంఘములను సందర్శిస్తున్నారు. మరియు ఈ అపోస్తలులందరూ ఎంతకాలము నివసించారు, డారెల్?

**డా. డారెల్ బోక్:** మంచిది, వారిలో అనేకులు 60 సంవత్సరము వరకు జీవించారు, మరియు వారిలో కొందరు 90 వరకు జీవించి నట్లుగా కొన్ని ఆధారాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, సత్యమేమంటే, వాళ్ళు 100 సంవత్సరము రాకముందు అందరూ చనిపోయారు, సరేనా? కాని అప్పటివరకూ వారందరూ సంఘములలో తిరుగుతూ బోధిస్తూ మరియు సరిచేస్తున్నారు. మరియు సిద్ధాంత ప్రమాణాలు మరియు మత ప్రమాణాలున్నాయి అవి పండితులచే చాలా ప్రారంభ కాలానికి చెందినవని మధ్య 30 దశకానికి చెందినవని చెబుతారు. మరియు ఫిలిప్పీయులు 2 మరియు కోలస్సీయులకు ఇలా మిగిలిన వాటితో మర్మగర్భితమైన మరియు వేదాంత సంగతులతో నింపబడిన కీర్తనలు ఉన్నాయి. మరియు బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనములవంటి సంస్కారములు ఉన్నాయి. వారప్పటివరకూ ఆచరించుచున్న బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనములలోని సిద్ధాంతమేమిటి?

**డా. డారెల్ బోక్:** మంచిది, బాప్తీస్మములోనున్న సిద్ధాంత మేమంటే పాత స్వభావము పోయి నూతన జన్మ అనుభవము ఉండుట; మరియు శుద్ధీకరణ అనుభవము, మరియు దానితో పవిత్ర పర్చబడుట వంటివి; తర్వాత నూతన జీవితముకు మీరు పిలువబడతారు. కనుక నూతనముగా జన్మించారు, మరియు ఇది నూతన జనం అనుభవము, నూతన ప్రారంభము, సజీవుడైన దేవునితో సంబంధమును తిరిగి నెలకొల్పుకొనుటను తెలియ జేసే ఆత్మ ప్రవేశము. దాని తర్వాత ప్రభు రాత్రి భోజనములోని మర్మమేమంటే నా రక్తములో నూతన నిబంధన (1 కొరింథీ 11:25), తానొకరోజు ప్రారంభిస్తానని వాగ్దానము చేసినదియేసు క్రీస్తు ప్రారంభించాడు, మరియు తన ప్రజలలో లోపలి మార్పును తీసుకు వచ్చులాగున నూతన నిబంధన సంబంధమును కలిగియున్నాడు. మరియు నిజానికి, లోపల జరిగే ఈ క్రియ ప్రధానమైనది, ఎందుకంటే అది లేకుంటే దేవుడు మనలనెలా ఉండటానికి సృష్టించాడో మనమది కాలేము.

**డా. దానియేలు బి వల్లాస్:** దానిని నేను బాప్తీస్మానికి జోడించుచు క్రైస్తవ జీవితానికి ప్రారంభ మంటున్నాను. నీవు క్రీస్తుతో ఒక నిబంధన చేస్తున్నారు మరియు ఆయన పరిశుద్ధాత్మ నిచ్చి నీతో నిబంధన చేస్తున్నాడు, నీటి బాప్తీస్మము మరియు ఆత్మ బాప్తీస్మము నిజానికి పర్యాయ పాదాలుగా కనిపిస్తాయి, కనుక వాటిని విడదీయలేము. మరియు దానితరువాత ప్రభురాత్రి భోజన సంస్కారములనేవి ఆయనతో సంబంధమును కొనసాగించుట వంటిది.ఈ విషయమును గురించే సంఘము ప్రతి వారమూ కొనసాగించినది. బాప్తీస్మము, ఒక వ్యక్తి బాప్తీస్మము తీసుకున్నప్పుడు, తర్వాత ప్రభువు ఎవరూ మరియు ఆయన మనకు చేసినదేమిటనే దానికి గుర్తుగా సంస్కారములను ప్రతి వారము తీసుకొనుటను కొనసాగించిరి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఆయన వారికి ఏమి చేసాడు?

**డా. దానియేలు బి వల్లాస్:** ఆయన వారికొరకు సిలువలో మరణించాడు; వారి పాప ప్రాయశ్చిత్తము చేసాడు; తిరిగి లేచాడు. కానీ నా ఉద్దేశములో ప్రభు సంస్కారములో ఉన్నది క్రీస్తుతో ప్రజలు ముఖ్యముగా కలిగియుండే విషయము ఆధ్యాత్మిక సంబంధము. "మీరు నా శరీరము తిని నా రక్తము త్రాగుదురు". (యోహాను 6:56)

**డా. డారెల్ బోక్:** అవును. మరియు నిజానికి, సువార్తలు కేవలం పాప క్షమాపణను క్షమాపను మాత్రమే చెప్పడం లేదని తెలుసు కోవడం మంచిదని నా ఉద్దేశము. సువార్తలు సజీవుడైన దేవునితో తెగిపోయిన సంబంధమును తిరిగి నిర్మించుకోవడము. అయితే అది సంపాదించుకోడానికి మార్గము పాప క్షమాపణ. కానీ సువార్తలు కేవలం మీ పాప క్షమాపనే అన్నట్లయితే క్షమాపణ ద్వారా దేవుడు చెయ్యాలనుకున్న దంతా మీరు పోగుట్టుకున్నట్లే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సత్యమేమంటే ఇప్పుడు మీదగ్గర ఉన్నాది, మరలా, క్రీ. శ 30 లో యేసు చనిపోయాడు మరియు మన సన్నివేశములో నుండి తప్పుకున్నారు. ఆ సమయములో అపోస్తలులు జీవిస్తూ మాట్లాడుతూ మరియు బోధిస్తున్నారు. మరియు మీదగ్గర, నిజానికి, కీర్తనలు మరియు మాత ప్రమాణాలు కలిగియున్నారు. మరియు మీకు తెలుసా, ఆ మాత ప్రమాణాలలో నాకిష్టమైనది మరియు గుర్తించుకోడానికి సులువైనది పేతురుగారి

మాటలలోని, "మీరాయనను సిలువవేసిరి, కాని దేవుడాయనను లేపెను". (అపో. కార్య. 3:14-15). అది చాలా సులువైనదంటున్నాను: "మీరాయనను సిలువవేసిరి, కాని దేవుడాయనను లేపెను". కానీ విషయమేమంటే తర్వాత, సంస్కార క్రియలు ఆ ఉపదేశము పూర్తిగా చొచ్చుకు పోవునట్లు చేస్తుంది. దాని తర్వాత, ఇప్పుడు అపోస్తలులు ఆ విషయాలను వ్రాయడం ప్రారంభించారు. ఇక్కడ మిమ్మును రెండు ప్రశ్నలు అడగనివ్వండి, వారు చెప్పిన దానిని వారేమన్నారు? మరియు వారు వ్రాసిన దానిని వాళ్ళేమన్నారు?

**డా. డారెల్ బోక్:** ఇవి ఒకే సమాధానము కలిగిన రెండు ప్రశ్నలు. అదేమంటే రెండిటినీ వాళ్ళు దేవుని వాక్య మన్నారు. ప్రకటించబడిన సువార్త వాక్యమునే దేవుని వాక్య మన్నారు. మరియు అపొస్తలులు వ్రాసి లేక తమ వద్ద శిష్యరికం చేయడానికి వచ్చిన వారితో వ్రాయించి సంఘములకు పంపిన పత్రికలు మరియు సువార్తలను వాళ్ళు దేవుని వాక్య మన్నారు. ఇది దేవుని నుండి వచ్చిన ఉపదేశము. నిజానికి, దేవుని వాక్యముయొక్క ఒక భాగమది. ఇది దేవుని ఉపదేశమని మరియు ఆయన నుండి వచ్చిన దేవోక్తి లేక వాక్యమని భావించారు. మరియు అక్కడనుండి దానికి అధికారము లభించింది, మరియు అక్కడనుండే దాని విశ్వాసనీయత వచ్చింది. కనుక ఈ సువార్త సందేశము సజీవుడైన దేవుని యొద్దనుండి మానవాళికియ్యబడిన సందేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** వాళ్ళు బోధించేప్పుడు దేవుని వాక్యాన్ని బోధిస్తున్నామని మరియు వారు వ్రాస్తున్నప్పుడు మనందరికీ అందుబాటులో ఉండులాగున దేవుని వాక్యాన్నే వ్రాస్తున్నామని భావించుకున్నారన్న విషయము నమ్మడానికి చాలా గొప్పగా అనిపిస్తుంది. సరే, ఇక్కడ నేనొక విరామ తీసుకోనున్నాను, మనము తిరిగి వచ్చిన తర్వాత పేతురు కాఫీ తాగుతున్నప్పుడు అతని మాటలు దేవుని వాక్యమా అని ప్రశ్నించ నున్నాను. దాని గురించి మరియు దానర్థ మేమిటో తెలుసుకుందాము. మరియు మేము వెంటనే తిరిగి వస్తాము.

విరామం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, తిరిగి వచ్చాము. మరియు మనమెక్కడ డా. డారెల్ బాక్ మరియు డా. డానియెల్ బి వాల్లస్ తో చారిత్రక యేసును గురించి మాట్లాడుతున్నాము. నేడు క్రీస్తు గురించి ప్రబలుతున్న విషయాలను ఎదుర్కోడానికి జవాబియ్యడానికి కావాలసిన సామర్థ్యము కొరకు క్రైస్తవ విశ్వాసులు తెలుసుకోవలసిన విషయాలను, డారెల్ మరియు డాన్ క్రైస్తవ విశ్వాసానికి యేసు సామాన్య మానవుడనే ఆలోచనకు మధ్య బేధాలను చెబుతుండగా వింటున్నాము. మనము పూరిస్తున్న సంసిప్త విషయమేమంటే, తిరిగి, యేసు జీవించాడనే నిజాన్ని, 12 అపోస్తులులను ఎంచుకున్నాడని, యేసు మరణించాడని, మృతులలోనుండి లేచాడని, మరియు దాని తర్వాత 50 రోజులకు పెంతెకొస్తన్న సత్యము. యేసు మూడు సంవత్సరాలలో బోధించింది 50 రోజులలో మర్చిపోయారని మానమనుకోము. వారెప్పుడు బోధించింది 3000 మంది మనస్సు మార్చింది. వాళ్ళు రోమా సామ్రాజ్య మంతటకూ వెళ్లి సంఘములను స్థాపించిరి. తర్వాత సజీవులుగా ఉన్న అపోస్తలులు సంఘములకు వెళుతూ బేధములను సరిచేస్తున్నారు. మరలా మీకు సంఘములలో బోధించబడిన సిద్ధాంత మొల్లమశముల బోధన, మత ప్రమాణాలు,

మరియు కీర్తనలు మరియు విశ్వాస ప్రమాణాలు ఉన్నాయి. మరియు మన 30 దశకం యేసు ఆరోహణమైన తర్వాత 40, 50 మరియు 60 దశకం, నిజమేమంటే, ఇప్పుడు అపొస్తలుల మరణాలు మొదలయ్యాయి, కాని సత్యమేమంటే వారు మరణించడానికి ముందే పత్రికలను మరియు పుస్తాకాలను వ్రాసారు. మొట్టమొదటిగా వెలుగులోకి వచ్చిన పుస్తకాలేవి?

**డా. డారెల్ బోక్:** మంచిది, మొట్టమొదటి పుస్తకాలు 40 దశకంలోని వనుకుంటాను. కొందరు యాకోబునక్కడ ఉంచుతారు. గలతీయులకు 40 దశకం అంతములో వ్రాయబడిందంటారు. ఇక 50 దశకానికి వ్రాతలు బాగా పెరిగి అనేక పుస్తకాలు వ్రాయబడటం జరిగాయి; 60 దశకం వరకు కొనసాగింది. పారంపర్యముగా, పేతురు మరియు పౌలు వారి విశ్వాసముకు చంపబడ్డారని మరియు హతసాక్షులయ్యారని మరియు 60 దశకం మధ్యలో వారు బోధించిన వాటికి హతసాక్షులయ్యారు చెప్పబడుతున్నాది. దాని తర్వాత చివరి పుస్తకమైన, ప్రకటన గ్రంధమును అనేకులు 90 దశకంలో లేక దాని తర్వాతి సమయములో వ్రాయబడిందంటారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. ప్రతి ఒక్కరూ దీని గిరినుంచి ఆలోచించేది, సరే, యేసు 30 దశకంలో చనిపోతే, మరియు పుస్తకలు వ్రాయబడటం 40 దశకంలో మొదలైతే యేసు ఉన్న సమయానికి దానికి మధ్య 10- 15 సంవత్సరాల వ్యతాసముంటుంది. మరియు స్థాపించబడిన సంఘముల మధ్య అపోస్తలుల తిరుగుతున్నారు. ప్రశ్నేమంటే, వారి పత్రికలు మొదటి నుండి వారు బోధించిన మరియు సంఘములలో కనుగున్నా విషయాలను, మరియు అపోస్తలులు చెబుతున్న వాటిని పూర్తిగా మార్చగలిగాయా? విశ్వాసముతో నున్న యేసు చారిత్రక యేసుకు వ్యతాసాన్ని తెచ్చులాగున మధ్యలో ఎక్కడైనా పెద్ద స్విట్చిని ఉంచారా? మంచిది, ఇప్పుడు వారు తమ పత్రికలు వ్రాస్తున్నారు, అవునా? కాని ఈ కార్యక్రమము మనమెక్కడకు చేరుకున్నామనేది ఆలోచించినప్పుడు ఆశ్చర్య మనిపిస్తుంది, మరియు అదేమంటే, వారు బోధిస్తున్నప్పుడు వారు నిజానికి దేవుని వాక్యాన్ని పలుకుతున్నారని ప్రకటించారు మరియు నిజానికి వారి వ్రాతలు దేవుని మాటలుగా చెప్పబడ్డాయి. దానికి ఆధారమివ్వండి.

**డా. డారెల్ బోక్:** మంచిది. ఇక్కడ మనము గుర్తించుకో వలసిన విషయమేదని నా అభిప్రాయమంటే, మీకు తెలుసా, మనము దేవుని వాక్యము గురించి మాట్లాడగానే మన ఆలోచన నిటారుగా ఒక పుస్తకానికి వెళుతుంది. మనము చక్కటి తోలు అట్టతో మరియు పరిశుద్ధ గ్రంధమని వ్రాయబడిన పుస్తకాన్ని ఊహించుకుంటాము. కాని నిజానికి, నూతన నిబంధనలో అనేక వాక్యభాగాలలోని దేవుని వాక్యాన్ని వింటున్నప్పుడు, మనము నిజానికి ప్రకటించబడిన సువార్త సందేశము మరియు అపోస్తలులు బోధించిన వాక్యము. ఇలాంటి అనేక వాక్యభాగాలున్నవి. మరియు డాన్ గారికి మంచి స్వరమున్నది.....

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, యేసుతోటే మొదటిగా ప్రారంభిద్దాము. మొదటిగా యేసు యొక్క మాటలు స్వయముగా దేవుని మాటలని మరియు తరువాత అపోస్తలులలా ప్రకటించడానికి గల రుజువు కావాలని ఆ మాటలు విన్న వారు తెలుసుకోవాలనుకుంటున్నారు. మరియు నిజానికి, వారి వ్రాతలకునూ అలానే చెబుతున్నారు. ఎందుకనే

విధానములో మనము వాటి గురించి మాట్లాడుకోవాలి. కానీ ప్రారంభిద్దాము... యేసే స్వయముగా చెప్పిన మాట నీకు చెప్పండి.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, మనయొద్ద యోహాను 3:34 ఉంది అక్కడ యేసు స్వయముగా తాను గురించి చెబుతూ అంటున్నాడు, "దేవుడు తాను పంపినవానికి ... దేవుని మాటలే పలుకును."

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** నా ఉద్దేశం, అది తనకు తానుగా వివరించుకున్నా అద్భుత మాట అనుకుంటాను.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది మనకు 1 థెస్సలొనీకయులకు 2:13 మంచి ఉదాహరణగా ఉంది. "ఆ హేతువుచేతను, మీరు దేవునిగూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్య మని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము". కనుక ఇక్కడ పౌలు తర్జుమాను బట్టి చూస్తే మీరు లేఖనము విన్నారని చెప్పడము లేదు కాని దేవుని ఉపదేశమంటున్నాడు, అది అయితే 'కెరిగ్మా' కావాలి లేక క్రీస్తును గురించిన అపొస్తలులా బోధ కావాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, తరువాతి స్థానమునకు వెళితే, నిజానికి పేతురు కాఫీ తాగుతున్నప్పుడు మానమర్థము చేసుకుంటే, నిజానికి పలికిన ప్రతిమాట లేఖనము కాదు. కాని మేమేమి చెబుతున్నామంటే మూలాంశము దేవుడేడి చెప్పాలనుకున్నాడనే విషయము, అవునా? కాని వారు వ్రాయడం ప్రారంభించి నప్పుడు అది కొద్దిగా బిగుసుకుంటుంది. లేక మీరు దానిని నాకొరకు నిరూపించండి. వాళ్ళు వ్రాసినప్పుడు, వాళ్ళు స్వయముగా దేవుని మాటనే వ్రాస్తున్నారని మరియు ఏ రీతిలో అది దేవుని వాక్యమని మనకెలా తెలుస్తుంది?

**డా. డారెల్ బోక్:** మంచిది, మరలా వాళ్ళు దేవుని ఉపదేశాన్ని మాత్రమే వ్రాస్తున్నామని అనుకున్నారు. ఇప్పుడు అనే విషాయమైన దృక్పదంతోనే వాళ్ళు సువార్తను వ్రాస్తున్నారు ఎందుకంటె ఇప్పుడది సంఘముపై ప్రభావము చూపనైయున్న అనేక సంగతులను చెప్పనున్నది. కానీ ఆ పత్రికలలో కొన్ని సందర్భాలలో వాళ్ళు, "నేను మీకు వ్రాసేవి మీరు నమ్ముకుంటే" మీకు తెలుసా, "నేనుకాడు వ్రాసేది ఆత్మయే మీకు వ్రాస్తున్నది" అంటున్నారు. లేక "మేము మానవ జ్ఞానముతో సమకూర్చబడిన వాటిని వ్రాయడము లేదు కాని ఆత్మీయ జ్ఞానమును ఆత్మీయ మాటలతో సమకూర్చువాటిని చెబుతున్నా మంటున్నాడు". కనుక చెప్పబడేవి దేవుని జ్ఞానము నుండి ఇవ్వబడినవి, ఇదే దేవుని వాక్యమనే వాటిపై ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇప్పుడు యోదా మతములో ఇది కొత్తది కాదు. ప్రవక్తలను ఇదే రీతిగా చేసినట్లు మనము పాత నిబంధనలో చూస్తాము.

కనుక యోదా మతములో వచ్చిన వాటికి కొనసాగింపుగా ఉన్నవి. మరియు ప్రజలకు ఆ ఆలోచన మరియు విషయాలు కొత్తగా అనిపించలేదు. మరియు అదే ఆ బోధనలకు అధికారమిచ్చి అవి పౌలు మాటలో లేక పేతురు

మాటలో కాదు కాని సజీవుడైన దేవుని మాటలని అర్ధము చేసుకోనున్నట్లుగా చేసింది. దేవుడు ఈ రచయితల ద్వారా మాట్లాడారు కనుక ఉపదేశము ఆయనదే అని భావించబడింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఒక్కసారి ఆగండి. నేను క్రైస్తవుడను కాకుంటే, దానినేనేలా నేను చూస్తానంటే క్రైస్తవులందరూ భావించేదంతా ముఖ్యమైనది కాదనుకుంటాను.

**డా. డారెల్ బోక్:** అది కచ్చితంగా సత్యము. నిజానికి అపోస్తలులు కలిగియుండటానికి కారణమేమంటే, అపోస్తలులనగా  వాడని అర్ధము. కచ్చితముగా చెప్పాలంటే ఒక పనిమీద పంపబడిన వార్తాహరుడని అర్ధము. మరియు యూదాకు బదులుగా మరొకరి ఎంపిక జరిగినప్పుడు కావలసిన అర్హతలు యేసుతో పరిచర్య ప్రారంభమునుండి ఉంది మొత్తం విషయాలను చూచినవాడు. (అపో. కార్య. 1:20-22) ఖచ్చితముగా ఆలోచిస్తే అపోస్తలుగా ఉండటానికి కావలసిన అర్హత యిది.

**డా. దానియేలు బి వల్లాస్:** కనుక మీరు చెప్పాలనుకునే ముఖ్య విషయమేమంటే అపోస్తలుడైనవాడు బాప్తీస్మ మిచ్చు యోహాను నుండి ఆయన ఆరోహణమువరకు కచ్చితముగా చూసిన వాడై యుండాలంటున్నారు.

**డా. డారెల్ బోక్:** కశ్చితంగా. సజీవుడైన యేసుతో పూర్తిగా ప్రకటించబడిన అనుభవము. ఇప్పుడు, దీనికున్న ఒకే ఒక మినహాయింపు, దానియొక్క పూర్తి అర్ధముతో పోల్చినప్పుడు, ఎవరంటే పౌలు. కాని పౌలునకు పునరుత్తానుడైన యేసును చూసిన అనుభవము అది అథ చులకనైనదేమీ కాదు. ఇది ఆ సూత్రముకున్న మిగిలిన వాటిని తెలువుతుందని నా ఉద్దేశము, ఆయన భూలోక పరిచర్య కాదు, కానీ పునరుత్తానుడైన యేసు. కనుకనే, మరియు నిజానికి, ఈ అనుభవమే పౌలును తాను ఎవరైనాతో హింసించాడో ఆ విశ్వాసము కొరకు హింసించబడులాగున మార్చి వేసింది.

**డా. దానియేలు బి వల్లాస్:** ఆయనొక విరుద్ధమైన సాక్షిగా కూడా వస్తాడు…

**డా. డారెల్ బోక్:** కచ్చితంగా కదా.

**డా. దానియేలు బి వల్లాస్:** ఒక రీతిగా, ఆయన ఒక గొప్ప కారణముతో క్రైస్తవులపై పడినాడని నా ఉద్దేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. కొన్ని విషయాలిక్కడ. అపోస్తలులు స్వయముగా వ్రాసిన లేక అపోస్తలులతో సహవాసము కలిగిన వారు ప్రత్యేక్ష సాక్ష్యులు చెప్పిన సమాచారమును లేక యేసుతో ఆసమయములో ఉన్నవారి సమాచారమును విని వ్రాసినటువంటి 27 పుస్తాకాలున్నాయి కదా? వారు చనిపోయినప్పుడు సమాచారం విషయమే అది వాటి అంతము. ఎందుకు?

**డా. డారెల్ బోక్:** యందుకంటే వారందరూ చనిపోయారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అది ప్రజల మనస్సులలో నాటబడాలనుకుంటున్నాను. నిజమేమంటే వారు క్రీ. శ 100 కు మరణించారు.

**డా. డారెల్ బోక్:** అవును. మరొక రీతిగా దీనిని చెప్పాలంటే చివరి అపోస్తలుడు చనిపోయినప్పుడు ప్రత్యేక్ష సాక్షుల మాట కూడా చనిపోయింది.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. డారెల్ బోక్:** అయితే ఇప్పుడు యేసు గురుంచి చెప్పా బడినదంతా మరొక తరగతికి చెందిన సమాచారం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. వాటిని మనము ఇగ్నేషియస్ మరియు అపోస్తలుల ఇతర విద్యార్థుల సమాచారము మరియు అపోస్తలుల సమాచారముకు సారూప్యము లేనట్లుగా చూపించుటలో రుజువౌతుంది. ఒక ఉదాహరణ ఇవ్వండి.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును. ఇగ్నేషియస్ ట్రేలియన్స్ 3:3 లో మరియు మగ్నేసియానుకూ వ్రాసిన పత్రికలో మరియు ఇతర స్థలాలలో చెబుతాడు, చూడండి, నేను పేతురును లేక పౌలును కాదు. నేను అపోస్తలుడను కాదు. నేను కేవలం దోషిని. వారివలె నేను శాసించలేను. ఆయన అటువంటి మాటలను నాకు మీమీద అధికారమున్ననూ నా అధికారము వారి దగ్గరనుండి వచ్చిన అధికార మంటున్నాడు.

**డా. డారెల్ బోక్:** కనుక పేంన్తోరు ఎప్పుడు దేవుని వాక్యం గురించి మాట్లాడిన అయితే అది అంతకు ముందు కాలములో వ్రాయబడిన వాటినుండి తీసుకున్నదైనా అయుండాలి లేక సంఘము దేవుని వాక్యముగా భావించిన నిజమైన సువార్తకు జోడించబడింది సమాచారమై యుండవచ్చు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. నేడు యేసు సామాన్య మనుష్యుడు మరియు క్రైస్తవత్వముకు మధ్యన పెరిగిపోతున్న విభేదము. మరియు వారు ఎంతో నైపుణ్యంగా ఉపయోగించే విషయమేమంటే అంత ప్రప్రధముగా వాక్యమునేలా ఉపయోగించ గలిగారు, అవునా? వివరించండి. మనకు కేవలం ఒక్క నిమిషమే మిగిలియుంది.

**డా. డారెల్ బోక్:** ప్రారంభమంటే అర్ధము 1 నుండి 4 శతాబ్దము మధ్యకాలంలో. సహజముగా 2,3,4 శతాబ్దాలలో. ప్రప్రధముగా అంటే 1 శతాబ్దము. కనుకనే "ప్రాధమిక క్రైస్తవ్యము భిన్నమైనది లేక వివాదరకములైన క్రైస్తవ విశ్వాసాలున్నాయనే" మాటలు ఉన్నాయి. అవి యాంత్రికముగా తర్జుమా చేయబడినవి, 2 3 4 శతాబ్దాలలో ఇటువంటి వాటి గురించిన రుజువులున్నవి, కాని మన ప్రాధమిక రచనలలో అవి లేవు. యేసు సామాన్య మనుషుడని ప్రజలు చెప్పేవాటిని 2 3 4 శతాబ్దాలలో చూస్తాము, మనము వాదించు చున్నవి కూడా మొదటి శతాబ్దానికి చెందినవి వాటికి కావలసిన సరైన ఆధారాలు లేకున్ననూ.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును, కనుక నిజానికి క్రైస్తత్వానికి సంబంధించి మనకు బలమైన సాక్ష్యాలు మరియు వ్రాతలు ఉన్నాయి కానీ మిగిలిన వాటికి సంబంధించి రెండవ శతాబ్దమునుండి మొదటి శతాబ్దముకు వెనక్కు వెళ్తుంది...

**డా. డారెల్ బోక్:** మరియు ప్రతులన్నీ పూర్తిగా పాడైపోయినవాని వాయించు చున్నారు; అనగా ప్రాధమిక ప్రతులన్నీ పాడైపోయినవి.

**డా. దానియేలు బి వల్లాస్:** కాని వాటికే ఆధారాలు లేవు.

**డా. డారెల్ బోక్:** అవును. పాడైపోవుటనేది అనేక పాపములను కప్పివేయును. వాటికి సంబంధించి మీయొద్ద ఏమీ లేవు, అది అంత దూరం వెళుతుందనే అవగాహన కూడా మీకుండదు. మరియు ప్రాముఖ్యముగా వేదాంతినికి సంబంధించి మీయొద్ద ఉన్న సమాచారంతో అంత వెనుకకు మీరు వెళ్ళలేరు.

**డా. దానియేలు బి వల్లాస్:** ఇక దానికి రెండవ వైపు ఏమిటంటే, మనయొద్ద నున్న .... ప్రారంభ ప్రతిలన్నియూ ఈ క్రైస్తవుల ప్రతులే. నా ఉద్దేశము, ఈ ప్రతులు మొదటి శతాబ్దముకు చెందినవనే ఆధారాలు మనయొద్ద నున్నవి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. ఇది చాలా బలమైన విషయమని నాకనిపిస్తుంది. చారిత్రకత దారము ఉపదేశముయొక్క నిలకడత్వము చివరివరకు వెళ్లినట్లుగా నీకు తెలుస్తుంది. దాని నింకా పూర్తిచేయలేదు మనము. ఇంకా ఈ సంసిప్త విషయాలను వచ్చే వారములో మాట్లాడనై యున్నాము. మనము అపోస్తలులా శిష్యులు నిజముగా ఏమి వ్రాసారు మరియు అపోస్తలికుల వ్రాతలను గురించి ఏమి చెప్పారనే విషయాలను మాట్లాడనున్నాము, సరేనా? మరియు వారు వ్రాస్తునప్పుడు తర్వాత మేము కొందరు చర్చి ఫాదరుల గురించి చర్చించ నున్నాము. దాని తర్వాత, మనమింకా బైబిలులో చేర్చబడని సువార్తలు నేడు నియయమించబడుతున్న గ్నోస్టిక్ క్రైస్తవత్వము గురించి మాట్లాడతాము. ఇప్పుడు, ప్రియులారా మారు ఈ విషయాలను అర్థం చేసుకున్నారనుకుంటున్నాను ఎందుకంటే మనచుట్టూ ప్రబలుతున్న వాదనలను మరియు మన చుట్టూ ఉన్నవారు అడుగుతున్న ప్రశ్నలకు జవాబిచ్చుటకు ఇవి చాలా ప్రాముఖ్యమైనవి. మా కార్యక్రమాన్ని చూచినందుకు వందనములు. వచ్చేవారం తిరిగి కలుసుకుందాం.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత FREE John Ankerberg Show App download చెసుకొండి**

**“Pray to accept Jesus Christ” @ JAshow.orgను**

**Download చెసుకోండి**

**కాపీరైట్ 2015 ATRI.**